**TAKEN PLEDGE ON THE OCCASION OF NATIONAL UNITY DAY ON OCTOBER 31ST**

## ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు



**నవతెలంగాణ–పరకాల**

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రతి ఒక్కరు వారి అడుగుజాడల్లో నడవాలని జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలను ఘనంగా ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఇందిరా దేవి, డాక్టర్ రాజయ్య, డాక్టర్ అశోక్, అధ్యాపకులు సుస్మిత, రాజు ,సంజయ్, రవికుమార్, సిబ్బంది ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి వల్లభాయ్ పటేల్

● ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 'పటేల్' జయంతి



పరకాల : అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న, ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్

**పరకాల:** స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలోని అన్ని రాష్ట్రాలను ఏకం చేసి భారతదేశ నిర్మాణానికి కృషిచేసిన గొప్ప మహనీయుడు, దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ యువతకు స్ఫూర్తి అని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ విభాగం, రాజనీతి శాస్త్రం, చరిత్ర విభాగాల ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. దేశ ఐక్యతలో విద్యార్థులు, అధ్యాపకులు పాత్రను గుర్తు చేస్తు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడిగా, భారత రాజ్యాంగ రచన కమిటీ సభ్యుడుగా వల్లభాయ్ పటేల్ అందించిన సేవలు నేటి యువతరానికి స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎల్.ఇందిరాదేవి, డాక్టర్ జి.ఓదేలు, ఎం.రవి కుమార్, డాక్టర్ ఎం.అరుణ, డాక్టర్ వి.రాజయ్య, అశోక్‌మోహె, ఎ.అనిల్‌కుమార్, సి.హెచ్ సుస్మిత, రాజశ్రీ, దుప్పటి సంజయ్, జి.స్వప్న, ఎం.డీ రఫీ, శ్రీనివాస్, బి.రాజు, సుమలత పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం.డీ సర్దార్ అధ్యక్షతన నిర్వహించగా విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ సంపతకుమార్ ప్రసంగించి పలుసూచనలు చేశారు.

**కమలాపూర్:** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అధ్యాపకులు, సిబ్బంది ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంపతకుమార్, ఎన్ఎస్ఎస్ పీఓ రాజకుమార్, అధ్యాపకులు పుష్పలత, కవిత, శ్రీదేవి, సురేష్‌బాబు, రాందాసు, కుమారస్వామి, శోభాదేవి, యామిని, శ్రీనివాస్, సంధ్యారాణి, మల్లయ్య, సిబ్బంది కొండయ్య, శ్రీనివాస్, కరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.



కమలాపూర్‌లో..